శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## అన్ని డివిజన్ల సమస్యలకు స్వతరమే పరిష్కారం అందిస్తాం

**నెల్లూరు కార్పోరేషన్, నవంబరు25ప్రభాతవార్త**



నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలోని స్థానిక సమస్యలను తెలుసుకోని వాటికి స్వతరమే పరిష్కారం అందించేలా అధికారులతో పర్యవేక్షిస్తామని నెల్లూరు కార్పోరేషన్ మేయర్ స్రవంతి పేర్కొన్నారు. నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశం శనివారం నెల్లూరులోని కార్పోరేషన్ కార్యలయంలోని డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. మేయర్ స్రవంతి ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో అజెండా 62 తీర్మానాలను, టేబుల్ అజెండాలో 33 తీర్మానాలను సభ్యులు ప్రవేశపెట్టిన అన్ని తీర్మానాలను కౌన్సిల్ అమొదించింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా విధి నిర్వహణలోని కార్మికుల సహజ మరణానికి రూ. 2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షలు చోప్పున పరిహారం అందించే ధృష్టికి తీసుకువెల్లి శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని ఇందుకు ముఖ్యమంత్రి వద్దకు తానే వెల్లి స్వయంగా కార్మికుల సమస్యల గురించి తెలిపి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. సాయంత్రం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డి.కే డబ్ల్యూ కాలేజ్ నుండి సారాయి అంగడిసెంటర్ మద్యలో అబ్దుల్ కలాం విగ్రహం, పోదలకూరు రోడ్డు సెంటర్ నందు అంభేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆమొదం తెలిపారు. నగర వ్యాప్తంగా పలు డివిజన్‌లలో నూతన సి.సి రోడ్లు, డ్రైన్‌లు నిర్మాణానికి ఇ ప్రోక్యూర్మెంట్ పద్ధతిలో టెండర్లు పిలిచేందుకు ఆమొదించారు. పారిశుద్య కార్మికులకు అదనంగా కావలసిన శానిటరి ఉపకరణాల కోరకు ఆమొదం తెలిపారు. కార్పోరేషన్ కమీషనర్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు నగర ప్రజలందరి సహకారంతో నెల్లూరు నగరపాలక సంస్థ ఉన్నతి సాధించేలా సమన్వయంగా కృషి చేస్తామని మేయర్ అకాంక్షించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు తమ డివజన్‌లలో ప్రస్తావించిన పారిశుద్య నిర్వహణ, డ్రైను కాలువల పూడికతీత, దోమలు, కుక్కల, పందులు, పశువుల నిర్మూలన, నియంత్రణతో పాటు, స్థానిక సమస్యలను, వివిధ అంశాలను
పరిష్కరించాలని కోరగా కార్పోరేషన్ అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని మేయర్ ఆదేశించారు.

**పారిశుద్య కార్మికుల సంఖ్య పెంచాలి**



కార్పోరేషన్ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్‌ల వారిగా కార్పోరేటర్‌ల ప్రతిపాదను తీసుకోని నగర అభివృద్ధికి, పారిశుద్య మెరుగు కోసం, పారిశుద్య కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. అలాగే ఇదే అంశంపై సమావేశంలో తీర్మానించి ఆ తీర్మానం కాపీని ప్రభుత్వానికి పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేంలో ఖలీల్ అహ్మద్, అన్ని డివిజన్‌ల కార్పోరేటర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, కమీషనర్ వికాష్ మర్మత్, నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

## క్వారీకి అనుమతులపై అభిప్రాయ సేకరణ

**రాపూరు, నవంబరు25ప్రభాతవార్త** రాపూరు మండలంలోని ఆర్.జె.ఆర్ స్టోన్ క్రషర్‌కు సంబందించిన క్వారీకి అనుమతులు మంజూరు చేసేందుకు జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు శనివారం క్వారీ వద్ద అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ అభిప్రాయ సేకరణలో నెల్లూరు ఆర్డీఓ ఎ.మలోలా, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ రాజశేఖర్‌లు పాల్గోని క్వారీ నిర్వహణపై ప్రజల నుండి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్బంగా రామిరెడ్డి పల్లి గ్రామస్తులు మాట్లాడుతూ క్వారీ నిర్వహణలో బ్లాస్టింగ్‌కు ఒక సమయం కేటాయించాలని కోరారు. అలాగే క్వారీ వద్ద బోర్ బ్లాస్టింగ్ కాకుండా చిన్న శబ్దంతో వచ్చే బ్లాస్టింగ్ ఏర్పాటే చేస్తే బావుంటందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాపూరు డిప్యూటీ తహశిల్దార్ సునీల్, విఆర్ఓ విజయమ్మ, క్వారీ యజమాని రామిరెడ్డి శివకుమార్ రెడ్డి క్వారీ కి సంబందించిన గ్రామల ప్రజలు పాల్గోన్నారు.

## వైసీపీ అరాచకపాలనకు త్వరలోనే ముగింపు

**నెల్లూరు నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం**



రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న అరాచకపుపాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడనున్నారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 43, 47, 44వ డివిజన్లలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నగరంలో ఏ ప్రాంతానికి పోయినా టీడీపీ చేసిన అభివృద్ధినే గుర్తు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని పొంగూరు పేర్కొన్నారు. కొందరు కావాలనే టీడీపీ కార్యకర్తలపైన దౌర్జన్యాలకి పాల్పడుతూ వారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. ఓటర్ వెరిఫికేషన్‌లో ఓటీపీ అడడగంలో తప్పేమిలేదని, మీకు ఇష్టముంటేనే ఓటీపీ చెప్పాలని లేకపోతే చెప్పవద్దన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని అభ్యంతరం, కేవలం ఒక్క నెల్లూరులోనే ఉడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరు తప్పుచేసిన వారిని శిక్షించిన వారిని కాకుండా ఏ తప్పుచేయని వారిని శిక్షించడం దారుణమన్నారు. తప్పుచేసిన ఏవరినైనా కఠినంగా శిక్షించాలని ఆయన ఎస్పీని కోరారు. రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ హయాత్‌బాబా, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, పిట్టి సత్యనాగేశ్వరరావు, తాళ్ళపాక అనూరాధ, మహేంద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య, నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, వీరమల్లు చంద్రశేఖర్, బ్రహ్మంచౌదరి, జాకీర్, దర్శి హరికృష్ణ, ఏడుకొండలు, నన్నేసాహెబ్, రియాజ్, ముజాహిద్, రబ్బానీ, మునికృష్ణ, మూసిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తాచెదారాలను బయటపడేసి అపరిశుభ్రత కలిగించొద్దు

**కావలి, నవంబరు 25 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ జరుగుతోందని ప్రజలు సహకరించాలని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. పట్టణంలోని ప్రజలు, వ్యాపారస్తులు చెత్తాచెదారాలను బయటపడవేయకుండా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందజేయాలన్నారు. పరిసరాలు బాగుంటేనే అందరి ఆరోగ్యం బాగుంటుందన్నారు. పట్టణంలో పలు చోట్ల నూతనంగా డస్ట్ బిన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రజలు వారి ఇళ్ళ వద్దకు శానిటేషన్ సిబ్బంది వస్తున్నారని వారికే చెత్తాచెదారాలు అందజేయాలన్నారు. చెత్తాచెదారాలు కాలువల్లో వేసినందు వల్ల మురుగు నీరు పారుదల నిలిచిపోయి ఆయా ప్రాంతాలు దుర్గంధభూయిష్టంగా మారిపోతున్నాయన్నారు. దీనివల్ల రోగాలు సంభవిస్తాయన్నారు. అందువల్ల ప్రజలు చెత్తాచెదారాలను బయట వేయవద్దని తెలిపారు. పూల అంగళ్లు, పండ్ల వ్యాపారస్తులు చెత్తాచెదారాలను మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలన్నారు. రోడ్లలో పడవేయవద్దన్నారు. సమీపంలో వున్న డస్ట్‌బిన్లలో చెత్తను వేయాలన్నారు. ప్రజలు, వ్యాపారస్తులు సహకరిస్తే కావలి పట్టణంప్రశాంత వాతావరణంలో పయనిస్తుందన్నారు.



## రైతన్నలకు ఊరటనిచ్చిన వర్షం

**వరికుంటపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త :**



మండలంలో శుక్రవారం రాత్రికి కురిసిన వర్షం వలన కుంటలు, వాగుల్లో నీరు చేరడంతో పాటు రైతన్నలకు కూడా కొంత ఊరటను కలిగించింది. గురువారం, శుక్రవారం రోజుల్లో కొద్దిపాటి జల్లులు కురవగా, శుక్రవారం అర్ధరాత్రి కురిసిన జడివానతో మండలంలోని కనియంపాడు వద్ద ఉన్న పిల్లాపేరు వాగు పొంగి పోర్లింది. దీంతో ఆ మార్గం కుండా రాకపోకలు ఆగిపోయాయి. మండలంలో శుక్రవారం నమోదు అయిన వరపాతం 56.8 మీమీ నమోదు అయ్యింది. సాగులో ఉన్న పొగాకు, శనగ, మినుము, బత్తాయి పంటలకు వర్షం ఊరటనిచ్చింది. అలాగే పశుపోషకులు సైతం ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరో కొన్ని రోజులు వర్షాలు పడితే చెరువులు పూర్తిగా నిండుతాయనే ఆశభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

## హోటల్‌లో పనిచేసే యువతి అనుమానాస్పద మృతి

**మనుబోలు, నవంబర్ 25, ప్రభాతవార్త:** కాగితాలపూరు గ్రామానికి చెందిన శరణ్య(20) అనే దళిత యువతి అనుమానస్పదంగా మృతి చెందింది. మృతురాలు బందువులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. కాగితాలపూరు రోడ్డు సెంటర్ లో ప్రముఖ హోటల్ లో శరణ్య పనిచేస్తుందని, మూడు రోజుల క్రితం అదే హోటల్ లో పనిచేస్తున్న చైన్నై కి చెందిన రాజా యువకుడితో శరణ్య కు గొడవ జరిగింది. అనంతరం శరణ్య ఎలుకలుకు పెట్టే పెస్టును తిని, ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. రెండు రోజలుగా ఆమె గూడూరు, నెల్లూరు లో ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందిందని, పరిస్థితి విషమించడంతో చైన్నైకు తరలించి, ప్రభుత్వ వైద్య శాలలో చేర్పించారనీ, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది.

# భూములకు సంపూర్ణ హక్కు:మంత్రి కాకాణి

**తోటపల్లిగూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త** మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి సంబంధించి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు, చుక్కల భూములకు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు సంబంధించి 247 మంది లబ్దిదారులకు చెందిన 172 ఎకరాలకు పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా, రైతులకు మంచి చేయడమే లక్ష్యంగా భూములను సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా భూ హక్కులు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. గత 20 సంవత్సరాలుగా పేద రైతులు భూములను సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టాలు ఇస్తే ఆ రైతు కుటుంబాలకు మేలు చేకూరుతుందన్న ఉద్దేశంతో రైతుల కలను సాకారం చేస్తూ, కోట్లాది రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు అందిస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జిల్లా వాప్తంగా అన్ని నియోజకవర్గాలకు కలిపి సుమారు 6500



ఎకరాలకు పట్టాల పంపిణీ చేపట్టగా, అందులో ఒక్క సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో 5.023 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తోటపల్లిగూడూరు మండలంలో 51 మంది రైతులకు 20.99 సెంట్ల భూములకు డీకేటీ పట్టాలు, రెండో విడతలో 54 ఎకరాల చుక్కల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి 48 మంది రైతులకు పట్టాలు, ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం ద్వారా భూములు పొందిన 148 మంది ఎస్సీ, ఎస్టీలకు 97 ఎకరాల భూములకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేస్తున్నట్లు చెప్పారు. కోట్లాది రూపాయల ఆస్తులకు సంబంధించి రైతులకు హక్కులు కల్పిస్తూ, వారి భవిష్యత్తు తరాలకు భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. తోటపల్లిగూడూరులో ప్రధానంగా ఎన్నో దశాబ్దాలుగా ఎటువంటి హక్కులు లేకుండా భూములు సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీలకు సంపూర్ణ హక్కులు కల్పించి, కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం సాహసోపేతమైన నిర్ణయంగా చెప్పారు. దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ అభ్యంతరం లేని 2 లక్షల ఎకరాలకు పైబడి ఒకే ఒక్క జీవోతో పరిష్కారం చూపడం, ఏ రాష్ట్రంలో లేని విధంగా అసైన్‌మెంట్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి అడుగులోనూ అన్నదాతకు మేలు చేసే కార్యక్రమాలే చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో సర్వేపల్లి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, మాజీ ఏఎంసీ డైరక్టర్ మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పీటీసీ శేషమ్మ, తహశీల్దార్ లావణ్య, సోషల్ వెల్ఫేర్ డీడీ రమేష్, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు, లబ్దిదారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలు లేకుండానే ప్రజాభిప్రాయమా?

**సైదాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త** మండల పరిధిలోని ఊటుకూరు, తురిమెర్ల గ్రామాల్లోని ప్రతిపాదిత ప్రాజెక్టు వద్ద నెల్లూరు ఆర్డీఓ మలోలా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సమక్షంలో మైనింగ్ అనుమతులపై శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మలోల మాట్లాడుతూ మండల పరిధిలోని ఊటుకూరు, తురిమెర్ల గ్రామాల్లో ఉన్న సర్వే నెంబరు 359/పీ, అలాగే సర్వేనెంబరు 446, 460, 461లో ఓపెన్ క్యాస్ట్ పద్ధతిలో 21.598 హెక్టార్ల విస్తీర్ణంలో మైనింగ్ నిర్వహించేందుకు ఎస్‌కే హబీబ్ భాషా మైన్స్ వారు ప్రభుత్వ అనుమతులు కొరకు దరఖాస్తు చేయగా ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని స్వీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందని అన్నారు. అందుకు అనుగుణంగా మైనింగ్ అనుమతులు ప్రభుత్వం



ద్వారా ఇస్తున్నట్లు తెలిపారు. అయితే స్థానిక ప్రజల అభిప్రాయాల కొరకు ఏర్పాటు చేసిన ఈ ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ ప్రజలు రాకుండానే అధికారులు సభను ఏర్పాటు చేయడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ లీజు కొరకు దరఖాస్తు చేసుకున్న యాజమాన్యం గ్రామ ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే బయట ప్రాంతాల వారిని తీసుకువచ్చి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని పలువురు విమర్శించారు. ఈ ప్రాంతంలో కాలుష్యం అధికంగా ఉన్నందున మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని ఎన్జీవోలు, స్థానికులు అధికారులను కోరారు. మైనింగ్ వల్ల



కాలుష్యాన్ని నివారించేందుకు మైనింగ్ యాజమాన్యం పక్కాగా హామీ ఇవ్వాల్సి ఉండగా వారు ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోవడంతో అధికారులు ఎలా సమావేశం ఏర్పాటు చేస్తారని ఎన్జీవోలు అధికారులను ప్రశ్నించారు. మైనింగ్ యాజమాన్యం లేకుండా అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయడంపై పలు విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు లేక.. అయోమయంలో బండేపల్లి రైతులు

**మనుబోలు, నవంబర్ 25, ప్రభాతవార్త :** మండలంలో చాలీ చాలనీ వర్షాలు, రైతుల రబీ సేద్యాయానికి ప్రశ్నార్ధకంగా మారింది. ముఖ్యంగా బండేపల్లి ఆయుకట్టు సేద్యానికి పెద్ద సమస్యగా మారింది. ఈ నెల 20 నుండి 25 వరకు కురిసిన వర్షాలతో పెద్దగా చెరువుల్లోకి నీరు చేరలేదు. దీంతో బండేపల్లి ఆయుకట్టు క్రింద వడ్లపూడి, వీరంపల్లి, బండేపల్లి, జట్లకొండురు, చెరుకువ మాడి, ముద్దమూడి, గురివిందపూడి చెరువుల క్రింద నార్లు పోసేందుకు రైతులు జంకుతున్నారు. చాలీచాలనీ వర్షాలతో రబీ సేద్యం జరగాలంటే భారీ వర్షాలు కురియాలనీ రైతన్నలు ఎదురుచూస్తున్నారు. ఎడాది పాటు 52.2 సెంటి మీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా ఇప్పటికి 24.5 శాతం వర్షపాతం, అంటే 50 శాతం మాత్రమే నమోదైంది. నవంబర్ నెలలోనే 31.4 సెంటి మీటర్ల వర్షపాతం కురియాల్సి ఉండగా, ప్రస్తుతం 22.2 శాతం మాత్రమే వర్షాలు పడ్డాయి. కండలేరు ఆయుకట్టు క్రింద తెలుగుగంగ జలాశయం నీళ్ళు విడుదల చేయడంతో 11 గ్రామాల రైతులు సేద్యానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ పరిస్థితుల్లో బండేపల్లి లింకు కాలువ పనులు పూర్తి అయ్యి ఉంటే తెలుగుగంగ నీరు వచ్చేవనీ బండేపల్లి ఆయుకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు కురిసి, చెరువులు నిండితేనే రబీ సాగు సాధ్యపడుతుందనీ రైతులు చెపుతున్నారు.



# పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా అధికారి

**సీతారామపురం నవంబర్ 25 ప్రభాతవార్త** జిల్లా టి.బి మరియు లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ ఖాదరీ వలి శనివారం సీతారామపురం పిహెచ్‌సి సందర్శించారు. పిహెచ్‌సి నందు హాజరు రిజిష్టర్ మందుల స్టాకు రిజిష్టర్లు, మందుల స్టోర్‌రూం, వ్యాక్సిన్ స్టాక్ తనీకిచేసి సిబ్బందికి తగుసూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతు ముఖ్యముగా టిడి పేషింట్లకు మందులు వాడుతున్న వారికి పుడ్‌బాస్కట్ ఇవ్వడం జరిగింది. టిబి మందులు డైలీ వాడుతు ఈ పుడ్‌బాస్కట్‌లోని ఆహారం వండుకోనమని సూచించారు. మరియు లెప్రసీ పేషింట్‌కి ఖాళీ చెప్పులు ఇవ్వడం జరిగింది. పిహెచ్‌సి ల్యాబ్‌ను తనీకి చేసి అన్ని పరీక్షలతోపాటు టిబి పరీక్షలు ఎక్కువగా చేయవలెనని సిబ్బందికి తెలిపారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ స్వప్న, సిహెచ్‌సి సూపర్‌వైజర్, సిబ్బంది, ఉదయగిరి టి.బి సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.



# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదు

**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** సమాజంలో యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఈఎస్ రవికుమార్ అన్నారు. కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయంలో శనివారం ఇటీవల కాలంలో రెండు కేసుల్లో స్వాధీనం చేసుకున్న 9 మద్యం సీసాలను ధ్వంసం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఇంటర్, డిగ్రీ , ఇంజనీరింగ్ కళాశాలలో మత్తు పదార్థాలు, తదితర అంశాలపై యువతలో అవగాహన కల్పించేలా అవగాహన సదస్సులు



నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలైన గంజాయి, సారాయి వంటి నిల్వలు ఉంటే ఆ సమాచారాన్ని టోల్‌ఫ్రీ నెంబర్ 14500కు అందజేయాలన్నారు. చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల భవిష్యత్తుపై అప్పుడప్పుడు వాకబ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ఎస్పీ , జిల్లా సెబ్ అధికారులు సూచనల మేరకు అక్రమ మద్యం నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు చేపడుతూనే ఉన్నామన్నారు. ఎక్కడైనా ప్రైవేట్ బస్సుల్లో అక్రమంగా మద్యం తరలిస్తుంటే ఆ సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈబీ కోవూరు సీఐ నరహరి, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా రాజ్యాంగ,సాంఘికశాస్త్ర దినోత్సవ వేడుకలు



**కలువాయి నవంబర్ 25 ప్రభాతవార్త** కలువాయిలోని బివిఎస్ఆర్ జడ్‌పి హైస్కూల్ నందు రాజ్యాంగ , సాంఘిక శాస్త్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గత నాలుగురోజుల నుండి నిర్వహించిన కార్యక్రమాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు,యు .లక్ష్మి,నారాయణ, పర్యవేక్షణలో విద్యార్దులకు వ్యాసరచన చిత్రలేఖనం,పాట పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో గెలుపొందిన ప్రధమ,ద్వితీయ,తృతీయ విజేతలకు ప్రోత్సహ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె అబ్బాస్ అలీ,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మల్లికార్జునరెడ్డి, బియ్యపు శ్రీనివాసులు,స్టాప్ సెక్రటరీ ఎం రాంబాబు,కె లక్ష్మీకాంతమ్మ,కె రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటలు సాగు చేయాలి



**కలువాయి నవంబర్ 25 ప్రభాతవార్త** ప్రస్తుతం సోమశిల జలాశయానందు నీరు లేకపోవడంతో రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నయంగా వర్షాధార పంటలైన పెసర, నువ్వులు, తదితర పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వి.ప్రతాప్ తెలిపారు. స్దానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయం నందు శనివారం గ్రామ వ్యవసాయ సహాయకులకు రివ్యూ మీటింగ్ నిర్వహించి ప్రస్తుతం రబీ 2023కు గాను రైతులు తీసుకోవాల్సిన వ్యవసాయ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా మండలంలో జనవరి 2024,9,18, తేది ల వరకు రోజుకు రెండు గ్రామాలు సందర్శించి కేంద్ర ప్రభుత్వ వారు ఇచ్చే లబ్దిని రైతులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.నానోయూరియా,నానోడిఎపి, ప్రాముఖ్యత గురించి కార్యక్రమంలో వివరించడం జరిగింది.ఈకార్యక్రమంలో వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్ళికానుకను పంపిణీ చేసిన కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్



విංజమూరు,నవంబర్ 25,ప్రభాతవార్త : వింజమూరు మండలంలోని నందిగుంట గ్రామంలో ని ఎస్సీకాలనీలోని గంగపట్ల వెంగయ్య-పెంచలమ్మల కుమార్తె వివాహం సందర్భంగా శనివారం కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ వధువు కొండమ్మకుపెళ్ళికానుకను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమంకోసం తమ ట్రస్ట్ ద్వారా వివిధ ప్రజా ప్రయోజన సహాయార్ధపనులను విరివిగా కొనసాగిస్తామన్నారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక ఉపాది అవకాశాలు కల్పించి ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదిగేలా ట్రస్ట్ సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సిఇఒ కాకర్ల వెంకట్, మన్నెం మధురెడ్డి, కోనేటి మార్కేండేయులు, సందిరెడ్డి మహేష్, టిడిపి ఎస్సీ సెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషకులకు విజ్ఞానబడి



వింజమూరు,నవంబర్ 25,ప్రభాతవార్త : వింజమూరు మండలంలోని చాకలికొండ పశువైద్యకేంద్రం పరిధిలోని ఊటుకూరుగ్రామపంచాయతీ తక్కెళ్ళపాడు గ్రామంలో శనివారం పశువైద్యాధికారి కొమ్మికోటేశ్వరరావ్ ఆధ్వర్యంలో పశుపోషకులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పశుపోషణలో చేపట్టాల్సిన సూచనలు , సలహాలు, టీకాల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పశువైద్యం నిమిత్తం 24గంటలు పనిచేసే 1962అంబులెన్స్ సౌకర్యం సేవల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పశువైద్య సహాయకులు గొర్ల మహేష్, హజరత్తయ్య, పాడిరైతులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరినీఓటర్లుగా నమోదు చేయాలి



**చేజర్ల,నవంబర్25,ప్రభాతవార్త** : చేజర్ల మండలంలోని అర్హులైన ఓటర్లను గుర్తించి సంబంధిత ఫారం 6లో ఓటరు జాబితాలో చేర్చాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత పేర్కొన్నారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎన్నికల విభాగ అధికారులకు, బిఎల్ఒలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 9తేదీ వరకు మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో అర్హులైన ఓటర్ల నుంచి ఫారంలను సేకరించాలన్నారు. ఇప్పటివరకు దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్న ప్రతి ఒక్క దరఖాస్తును పరిశీలించి ఓటరు ముసాయిదా జాబితాలో మార్పులు, చేర్పులు చేపట్టాలన్నారు. ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి ఓట్లను తొలగించాలన్నారు. ఓటరు జాబితాల్లో తప్పులు దొర్లితే సంబంధిత అధికారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని గ్రామాల్లో బిఎల్ఒలు ఇల్లిల్లు తిరిగి ఓటరు జాబితాను పారదర్శకంగా ఉండేలా చేయాలని సూచించారు. చేజర్ల మండలంలో న్‌హెచ్ 67కు సంబంధించి కాకివాయి , నాగులవెల్లటూరు, ఏటూరు, చిత్తలూరు గ్రామాలకు సంబంధించిన రైతులతో సమావేశం నిర్వహించారు. సుమారు 60మంది రైతులభూములకు అవార్డులు ప్రకటించారు. ఎన్‌హెచ్ 67కు సంబంధించి రైతులు భూములు కోల్పోతే తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో తహసిల్దార్ పి.విజయ్, బిఎల్ఒలు, సూపర్‌వైజర్లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన



**వింజమూరు,నవంబర్ 25,ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 'మన అంగన్ వాడీ' నాడు-నేడు కింద కేంద్రాల్లో మౌళిక వస తులు, సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేప ట్టిందని జిల్లా శిశుసంక్షేమ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనాసుజన్ పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలోని వింజమూరు,కొండాపురం, జలదంకి, కలిగిరి మండలాల్లో సొంత భవనాలు కలిగిన 74అంగన్‌వాడీ కేంద్రాలకు నాడు - నేడు పథకం కింద మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరయ్యాయన్నారు. ఈపనుల్లో ఎప్పటికప్పుడు నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తూ త్వరితగతిన పనులు పూర్తిచేయాలన్నారు. మరమ్మత్తులు పూర్త యితే చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం లేకుం డా ఉంటుందని, ఆట,పాటలు , విద్యను నేర్చుకు నేందుకు అవకాశాలు మెరుగుపడతాయన్నారు. చిన్నారుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, వారి సంక్షేమం పట్ల కనపరుస్తున్న ఆసక్తి ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ శ్రద్ధతో ఈ పథకాన్ని సఫలీకృతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంద న్నారు. కావున అంగన్‌వాడీ కార్యకర్తలు, సూప ర్‌వైజర్లు తగిన జాగ్రత్తలు వహించి మరమ్మత్తులు త్వరితగతిన పూర్తిచేసేలా చూడాలన్నారు. అ నంతరం ఆమె స్థానిక సుజాతనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో గృహసందర్శన చేసి ఐసిడిఎస్ నుంచి అందుతున్న పౌష్టికాహారం, సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఒ లు పద్మజాకుమారి,లావణ్య, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సి.హెచ్.ఉషారాణి, టెక్నికల్ సపోర్టర్స్ పి.నేతాజీ, లావణ్య, వింజమూరు, ఉదయగిరి ప్రాజెక్ట్‌ల పరిధిలోని సూపర్‌వైజర్లు షకీల, సుజాత, విజయలక్ష్మి, హైమావతి, శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివునికి ఏకాదశ రుద్రవాభిషేకం

**వింజమూరు,నవంబర్ 25,ప్రభాతవార్త** : వింజమూరులోని ప్రసన్నారెడ్డినగర్‌లో వేంచేసియున్న హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం చతుర్ధశి, పౌర్ణమి సందర్భంగా శ్రీఅన్నపూర్ణ సమేత ఓంకారేశ్వరస్వామికి మహాన్యాసపూర్వకంగా ఏకాదశ రుద్రవారాభిషేకం జరుగుతుందని ఆలయ అర్చకులు సాయి స్వామి తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటలకు మహాసంకల్ప యాత్ర జరుగుతుందన్నారు. 11.30గంటలకు అన్నాభిషేకం, మంగళహారతి, మహాయంత్రపుష్ప కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. పూజలో పాల్గొనేవారు పూజాసామాగ్రిని తీసుకురావాలన్నారు. భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.



# యువకుల జీవనోపాదికి 50వేలు ఆర్థికసాయం

వింజమూరు,నవంబర్ 25,ప్రభాతవార్త : మండలంలోని బొమ్మరాజుచెరువు లోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద శనివారం దుత్తలూరు మండలం నర్రవాడకు చెందిన 15ఎస్టీ కుటుంబాలకు చెందిన యువకులకు వారి జీవనోపాదికొరకు తీన్‌మార్‌బాండ్‌మేళంకు సంబంధించిన సామాగ్రి కొనుగోలుకు కాకర్ల సురేష్ 50వేల రూపాయలను అందజేశారు. నర్రవాడకు చెందిన బిజెపి నాయకుడు మేకపాటి మాల్యాద్రినాయుడు అభ్యర్ధన మేరకు యువత ఉపాదికొరకు ఈ సాయమందజేశామని సురేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో సిఇఒ వెంకట్, సందిరెడ్డి మహేష్, మన్నెం మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రత్నం సిబిఎస్ఈ పాఠశాలలో ఘనంగా సైన్స్‌ఫేర్ కార్యక్రమం


**నెల్లూరు,నవంబరు25 ప్రభాతవార్త-విద్య** నగరం లోని స్థానిక ధనలక్ష్మీపురం రత్నం సిబిఎస్ఈ పాఠశాలలో శనివారం సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను ఘంనగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎండి రామా వేణుగోపాల్ మాట్లాడుతు విద్యార్ధుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. విద్యార్ధులను చిన్న తనం నుండే సైన్స్‌పై అవగాహన కలిగే విధంగా అద్యాపకులు, తల్లిదండ్రులు కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. నేటి విద్యార్ధులే రేపటి భావి భారత పౌరులన్నారు. విద్యార్ధులను నేడు ప్రోత్సహిస్తే భావితరాల్లో శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల విద్యాశాఖ అధికారి తిరుపాల్ , అర్బన్ విద్యాశాఖ అధికారి బిగ్‌షాల్‌లు పాల్గొని సైన్స్ నమూనాలను పరిశీలించారు.

ఉత్తమంగా నిలిచిన వాటిని తదుపరి గ్రేడ్‌కుఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్ధుల్లో సృజను వెలికి తీయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రత్నం విద్యాసంస్థల ఎండి వేణుగోపాల్ అభినందనీయులని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్ధులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రామలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పొదుపు మహిళలకు జగనన్న సహకారం అద్భుతం

**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని కట్టుబడిపాళెంలో స్లం సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజల పాల్గోన్నారు.ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు పొదుపు మహిళలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రోత్సహం ఇస్తున్నారని పొదుపు మహిళలందరు దీనిని గుర్తు పెట్టుకోవాలని ఆమో కోరారు. మన శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కూడా పొదుపు మహిళలు అంటే ఎంతో అభిమానం అని వారి అభ్యున్నతికి ఆయన పూర్తి స్దాయిలో సహకారం అందిస్తున్నారని వివరించారు.ఈకార్యక్రమంలో భాగంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజను,కౌన్సిలర్ నాగరాజును ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఏపిఎం లలిత, మెప్మా సివో నర్మద పొదుపు మహిళలు పాల్గోన్నారు.



# మహాధర్నాను జయప్రదం చేయండి

**ఇందుకూరుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త** ఈనెల 27,28వ తేదీల్లో విజయవాడలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని మండల సీఐటీయు అధ్యక్షులు ఎస్‌కే చాన్‌భాష కోరారు. శనివారం మండలంలోని ఇందుకూరుపేటలోని ఆటో స్టాండ్ వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో కార్మిక వర్గానికి తీవ్రంగా హానీ చేస్తున్నాయని అన్నారు. కనీస వేతనాలు ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏవి లేకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభత్వం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, బ్యాంకులో ఎయిర్‌ఫోర్ట్స్ స్టీల్ ప్లాంట్‌లు, బ్యాంకులు సముద్ర మార్గాలు అన్ని అమ్మేస్తున్నారని అన్నారు. దివాలా తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు ఐక్యమై విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆటో యూనియన్ సభ్యులు నక్క నరసింహ, సీనయ్య, ఫయాజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.



## 27న మణికంఠనగర్‌లో రుద్రాభిషేకం

**బిట్రగుంట, నవంబరు 25 ప్రభాతవార్త** బోగోలు పంచాయతీలోని మణికంఠనగర్‌లో శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో ఈ నెల 27న కార్తీక పౌర్ణమి సందర్భంగా మాన్యాస రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు మందిర కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమానికి అన్నప్రసాద వితరణ కావలికి చెందిన జనిగర్ల మహేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతుందని కావున ఈ మాన్యాస రుద్రాభిషేకంలో భక్తులువిశేషంగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## కుర్రపల్లి గ్రామంలో పోలీసులు అవగాహన సదస్సు

**ఉదయగిరి,నవంబర్ 25,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం కుర్రపల్లి బిసి కాలనీ లో ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.గిరిబాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో సిఐ వి.గిరిబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వారంలో రెండు రోజులు గ్రామాల్లో పర్యటిస్తున్నామనీ తెలిపారు.గ్రామాల్లో ఎదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్క రించడం,ప్రజలతో మమేకమై అభివృద్ధికి సహాకరించడం లాంటి అంశాల పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరు ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని అవలంభించాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో ఎస్సై కె.ఇంద్రసేనారెడ్డి,సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రకు ఈ నెల 27 నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ



**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో ఇటీవల ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రకు సంబంధించి సచివాలయ స్థాయిలో ఈ నెల 27 నుంచి 15 సంవత్సరాలు పైబడ్డ యువతీ యువకుల నుంచి దరఖాస్తులు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఈ క్రీడకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఫిజికల్ డైరెక్టర్లతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఈ క్రీడలకు సంబంధించి కబడ్డీ , ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ప్రారంభంలో సచివాలయ స్థాయిలో, అనంతరం మండల స్థాయిలో, తదుపరి నియోజకవర్గం, ఆఖరున జిల్లా స్థాయిలో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఐదు క్రీడలకు సంబంధించి కోవూరు మండలంలో 9 క్రీడా మైదానాలను ఇప్పటికే ఎంపిక చేయడం జరిగిందన్నారు. కోవూరులోని కొత్తూరులో ఉన్న కేఎస్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం, గంగవరం గ్రామంలో ఉన్న గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం, వీటితో పాటు గుమ్మలదిబ్బ, పాటూరు, లేగుంటపాడు, ఇనమడుగు, వేగూరులో ఉన్న ఉన్నత పాఠశాలల క్రీడాప్రాంగణాలు, కోవూరులోని ఉన్న పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఒక్కో సచివాలయం పరిధిలో 5 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీలో 10 మంది వలంటీర్లు కూడా ఉంటారన్నారు. గ్రామాల్లో మరుగున పడిన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ప్రభుత్వం ఈ క్రీడలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ , గృహ నిర్మాణ శాఖల ఏఈలు జగదీష్, మాధవయ్య, ఫిజికల్ డైరెక్టర్లు మధుసూదన్‌రావు, రమేష్‌బాబు, డెలీలా, తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిరోధక చట్టం పై మండల సమావేశం



**ఉదయగిరి,నవంబర్ 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి లోని స్త్రీ శక్తి భవన్‌లో శనివారం బాల్య వివాహాల నిరోధక చట్టం పై మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని ఎంపిడిఓ డి.ఈశ్వరమ్మ నిర్వహించారు.ఈ సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో భాగంగా ఎంపిడిఓ డి.ఈశ్వరమ్మ మాట్లాడుతూ ఉదయగిరి మండల పరిధిలోని 17 పంచాయతీలలో బాల్య వివాహాలు జరగకుండా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్య వివాహాలను నిరోధించాలనీ కమీటి సభ్యులకు సూచించారు.అలాంటి వివాహాలు ఎక్కడైనా జరుగుతుంటే సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ,బాల్య వివాహాలను అడ్డుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంఈఓ తోట శ్రీనివాసులు,ఎఎస్సై శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలిలో ముగిసిన క్లౌడ్ కంప్యూటరింగ్ శిక్షణ

**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో నవంబర్ 9వ తేది నుంచి ప్రారంభమైన క్లౌడ్ కంప్యూటరింగ్ వర్క్ షాప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టీఎల్‌వీఎల్ఎన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ , గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు క్లౌడ్ కంప్యూటింగ్‌లో వస్తున్న నూతన సాంకేతికతపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌ను విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తమ కళాశాలలో నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ ఇన్‌చార్జి విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్, ఐఐసీసీ కన్వీనర్ పి. చక్రపాణి, కోఆర్డినేటర్ సీహెచ్ శిల్పి ప్రియాంక, తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నవంబర్ 26వ తేది రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రాథమిక దశ నుంచి రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన పెంపొందిం చేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు.

## విద్యుత్ బిల్లుల కేంద్రాలు యథాతథం

**నెల్లూరు నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యుత్ బిల్లులు వసూలు చేసే అన్ని కేంద్రాలు యథాతథంగా ఈనెల 26, ఆదివారం కూడా కొనసాగుతాయని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్ఈ వి విజయన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## డిసెంబరు 9న కమ్మవారి కార్తీక వనభోజనాలు

**కావలి రూరల్, నవంబరు 25 ప్రభాతవార్త** కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో కావలి పిజి సెంటర్ ఎదురుగా వున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వద్ద బొల్లినేని చెంచురామయ్య నాయుడు సభా ప్రాంగణంలో డిసెంబరు 9వ తేదిన కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమ్మ వారి సేవా సమితి అధ్యక్షులు మాకినేని మాల్యాద్రినాయుడు తెలిపారు. కావలిలో శనివారం కార్తీక వనభోజన మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాల్యాద్రినాయుడు మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్తీక వనభోజన కార్యక్రమానికి కమ్మ సోదర, సోదరీమణులు అందరూ వారివారి కుటుంబ సభ్యులతో పాల్గొనాలని కోరారు.బొట్లగుంట శ్రీహరినాయుడు, వేలూరు జయచంద్ర నాయుడు, ఆరికట్ల మధుసూదన్‌రావు, బొట్లగుంట మాల్యాద్రి, మంచాల ప్రసాద్, పల్లా వెంకటేశ్వర్లు, వర్దినేని భాస్కర్‌నాయుడు, పులివర్తి రమేష్‌నాయుడు, సుబ్రహణ్యంనాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, శైలజమ్మ, మనోరమ, మల్లిక, నిర్మల, పురుషోత్తం నాయుడు, కమ్మ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో అంతులేని అవినీతి



**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో భూసేకరణ, లెవలింగ్ లబ్దిదారుల ఎంపిక నుంచి ఇళ్ల నిర్మాణం వరకు అంతులేని అవినీతి జరిగిందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కాలనీలో జరుగుతున్న నిర్మాణాల్లో వైసీపీ నాయకులు, అధికారులు మిలాకత్ అయి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారన్నారు. జగనన్న కాలనీల కోసం జరిగిన భూసేకరణలో వందల కోట్ల అవినీతి జరిగిందన్నారు. ఇళ్ల స్థలాల కోసం తీసుకున్న భూ ములకు అధికార పార్టీ నాయకులు ప్రభుత్వం నుంచి ఎక్కువ ధర తీసుకని రైతులకు తక్కువగా ఇచ్చార న్నారు. అదేవిధంగా ఈ కాలనీల్లో లెవలింగ్ కోసం ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున నిధులు కేటా యించిన ఆ పనిలో కూడా అవినీతి చోటు చేసుకుందన్నారు. దీంతో పాటు లబ్దిదారుల ఎంపికలో కూడా అక్రమాలు జరిగాయని, నేతలు సిఫార్సు చేసిన వారిలో స్థలాలు ఇవ్వడమే కాకుండా ఒక్కో నాయకుడు భినామి పేర్లతో 10 నుంచి 20 స్థలాల వరకు పొందిన ఉన్నారన్నారు. ఈ విషయమై జిల్లాలోని సంబంధిత తహసీల్దార్లను లబ్దిదారుల జాబితా ఇవ్వమని అడిగినా వారు ఇవ్వడంలేదన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన పాత ఇళ్లకు సైతం రంగులు వేసి బిల్లులు చేయించుకున్నారన్నారు. ఇటీవల కావలిలో కొద్దిపాటి వర్షానికే జగనన్న కాలనీలోని ఇళ్లు కూలిపోవడం జరిగిందన్నారు. ఈ కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు నాశిరకంగా నిర్మిస్తున్నా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకున్నారన్నారు. ఈ విషయమై జిల్లాలో జగనన్న కాలనీల్లో జరిగిన భూసేకరణ, లెవలింగ్ తదితర అంశాలపై జిల్ల కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు రవికుమార్, విజయ్, గోపాల్, నిరంజన్, మల్లికార్జున, శ్రీహరి, మహమ్మద్, లక్ష్మయ్య, వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

## దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమాలు



**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు.. దీనిని దృష్టిలో ఉంచుకుని పలువురు దా తలు అన్నదాన కార్యక్రమంలో పాలు పం చుకునేందుకు ముందుకు వస్తున్నారు. కోవూరు మండలంలోని నాగవరపమ్మ దేవస్థానంలో కార్తీకమాస పర్వదినం సందర్భంగా 40 రోజుల పాటు అయ్యప్పలకు దాతల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించేందుకు హరిహ రపుత్ర సమాజం ఆధ్వర్యంలో మల్లికార్జు నరెడ్డి మిత్రబృందం ముందుకు వచ్చారు. ప్రతి రోజూ ఈ దేవస్థాన ప్రాంణంలో 200 మంది తక్కువ కాకుండా భోజన సౌకర్యాలను అందిస్తున్నారు. అదేవిధంగా స్థానిక వీరాంజనేయస్వామి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ప్రత్యేకంగ చొరవ తీసుకుని దాతల సహకా రంతో ప్రతిరోజూ అన్నప్రసాద కార్యక్రమాన్ని దేవాలయంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. భగ ‘వంతునికి సేవ చేయాలనే లక్ష్యంతో దాతల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మల్లికార్జునరెడ్డి మిత్రబృందం ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా పల్లకి సేవ

**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో కార్తీకమాస శనివారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఉభయకర్తలుగా బైనా సుబ్బయ్య, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి ఉన్నారు.

## పారుదల కాలువకు మరమ్మతులు చేయాలి



**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడుకు సంబంధించి కొత్త కాలువ, సాయిపాలెం కాలువ, లోతు కాలువలను ఉపాధి హామీ పథకం ద్వారా మరమ్మతులు చేసేలా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పడుగుపాడు సహకార సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు, లేగుంటపాడు గ్రామ పంచాయతీల్లో శనివారం రబీ పంటకు సంబంధించి నీటి యాజమాన్యం, విత్తనాల ఎంపిక, తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అవంగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఇందిరావతి మాటా ్లడుతూ నారుమడికి కూడా రైతులు డీఏపీతో పాటు పొటాష్, యూరియా కూడా వాడుకోవాలన్నారు. 5 సెంట్ల నారుమడికి 2 కిలోల డీఏపీ, 2 కిలోల పొటాష్‌ను విత్తనం చల్లే ముందు దుక్కిలో వేయాలని సూచించారు. దీంతో పాటు యూరియాను కూడా 2 కిలోలు దుక్కిలో వేయాలని ఈ సందర్భంగా ఆమె రైతులకు సూచించారు. జింక్‌లోపం రాకుండా 2 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, లేగుంటపాడు ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు రక్షణ పరికరాలను వితరణ చేసిన కర్నాటి



**కావలి రూరల్, నవంబరు 25 ప్రభాతవార్త** వాసవీ క్లబ్ అధ్యక్షులు కర్నాటి వెంకట సుబ్బా రావు ట్రాఫిక్ పోలీసులు ఎండా కాలంలో ఎం డకు, వానా కాలంలో వర్షానికి ఇబ్బందులు పడటాన్ని గమనించి వారికి సేవా దృక్పదం తో రక్షణ పరికరాలను వితరణ చేశారు. కావలి ఉదయగిరి బ్రిడ్జి సర్కిల్‌లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు రక్షణ పరికరాలైన రెయిన్‌కోట్లు, తలకుటోపీ, టర్కీ టవల్ తది తర వస్తువులను శనివారం కావలి డిఎస్పీ వెంకట రమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంచి ఆలోచనతో ట్రాఫిక్ పోలీసులకు తన వంతు సహాయ సహకారాలు అందించిన కర్నాటి వెంకట సుబ్బారా వును డిఎస్పీ వెంకట రమణ శాలువతో సత్కరించి అభినందించారు. అలాగే పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, వాహనదారులు కర్నాటి సుబ్బారావును అభినందించారు. కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాస ‘రావు, టు టౌన్ సిఐ సుధాకర్‌రావు, డాక్టర్ పాదర్తి నాగరాజు, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అష్టదిగ్గజ కవులతో గండికోట



**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** జేఎన్టీయూ కాకినాడలో జరుగుతున్న పిల్లల పండుగలో బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు,జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్ ప్రతిభ చాటారు. పిల్లల పండుగలో శనివారం శ్రీకృష్ణదేవరాయల భువన విజయం,అష్టదిగ్గజ కవుల వేషదారణతో తెలుగు సాహితీ వైభవం పేరుతో నాటిక రచించి,దర్శకత్వం వహించి అందరి మన్ననలు పొందారు. తెలుగు శతకకారులైన తెనాలి రామలింగ,ధూర్జటి,అల్లసానిపెద్దన రచించిన శతకాలను పరిచయం చేసి తెలుగు సాంస్కృతిక వైభవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మభాషకు జీవం పోస్తున్న గండికోటను తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అధికారులు అభినందించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు

### అందుకున్న చీదరాల చెన్నయ్య



**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి ఆద్వర్యంలో శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రంలోని హోసూరులోని హోటల్‌క్లరిస్టా నందు వివిధ రాష్ట్రాలకు చెందిన సామాజిక సేవకులకు అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు.బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన డాక్టర్ చీదరాల చెన్నయ్య గత 15 సంవత్సరాల నుండి చేస్తున్న సామాజిక సేవల్ని అభినందిస్తు ముఖ్య అతిధులచే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎక్కలెన్స్ అవార్డును అందుకున్నారు.సినీనటి మంజుల, ఇంజనీరింగ్ త్యాగరాజు, ఏక్తఫౌండేషన్‌ఫౌండర్ బసవయోగి గురూజి, రిటైర్డ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలపతి ,సినీనటులు రచయితలు, మురళీమోహన్‌రాజ,యోగేష్‌కుమార్,తదితరులు డాక్టర్ చీదరాల చెన్నయ్యను అభినందించారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసిన లైఫ్ లైన్ ఫౌండేషన్



**కావలి రూరల్, నవంబరు 25 ప్రభాతవార్త** కావలి పట్టణం వివిధ ప్రాంతాలలో చలికి నిద్రిస్తున్న వారికి లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, పెద్దపవని బస్టాండ్, ట్రంకురోడ్డు, కలుగోళమ్మ గుడి, శివాలయం, ఉదయగిరి బ్రిడ్జి తదితర ప్రాంతాలలో వర్షానికి, చలికి నిద్రిస్తున్న వారికి దుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షులు తాడికొండ నవీన్ మాట్లాడారు. గత ఏడు సంవత్సరాలుగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి చేస్తున్నామన్నారు. కులమతాలకు, వర్గాలకు అతీతంగా నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. ఫౌండేషన్ సభ్యురాలు తిరుమల మాట్లాడుతూ వుండడానికి ఇల్లు, తినడానికి తిండి లేని అభాగ్యులు ఎంతో మంది వున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. అనేక సామాజిక సేవలు చేస్తున్న లైఫ్ లైన్ ఫౌండేషన్ సంస్థలో తాను సభ్యురాలుగా వుండటం గర్వంగా వుందన్నారు. ఈ కార్యక్రమానికి రెడ్‌ఫీల్డ్స్ పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేసిన పాఠశాల కరస్పాండెంట్ ప్రభావతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌లైన్ ఫౌండేషన్ సభ్యులు నవీన్, రెడ్‌ఫీల్డ్స్ పాఠశాల విద్యార్థులు బూదూరు అజయ్, శుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అభద్రతా భావంతో బతకడం దేశానికే అవమానం

**కావలి, నవంబరు 25 ప్రభాతవార్త** పురుషాధిక్య సమాజంలో పలు రకాల హింసకు గురవుతూ మాన ప్రాణ రక్షణ లేకుండా అభద్రతా భావంతో మహిళలు బతకడం యావత్తు దేశానికే అవమానకరమని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద తెలిపారు. కావలి పెన్షనర్స్ అసోసియేషన్‌లో శనివారం అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నాటి మధ్య యుగం నుండి నేటి అధునాతన యుగంలో మహిళలు అన్ని రంగాలలో ఎదుగుతూ సమర్ధతను, నైపుణ్యాలను నిరూపించుకుంటూ ‘కాదేది మహిళ కసాధ్యం’ అని చాటిచెబుతున్నారన్నారు. అయినా మన దేశంలో స్త్రీలు రెండో తరగతి పౌరురాలిగానే గుర్తించబడుతుందన్నారు. ఈ పురుషాధిక్య ప్రపంచంలో లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, విద్యాలయాలలో, వసతి గృహాలలో, బజారులలో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్‌లలో, కదిలే వాహనాలలో వావివావి వరస లేకుండా జరుగుతున్నాయన్నారు. పసిపాపల నుండి ముసలవ్వల దాకా మృగాళ్ల దాడులకు అత్యంత భయకరంగా బలవుతున్నారన్నారు. మణిపూర్‌లో జరిగిన భారతమాతలపై దుశ్శాసన పర్వాలు ప్రపంచ దేశాల ముందు మన దేశం ప్రతిష్టను దెబ్బతీశాయన్నారు. గృహ హింస నిరోధక చట్టం, వరకట్న వేధింపులు తదితర వాటిపై ఆమె మాట్లాడారు. మానవతా సంఘీభావం కలిగి ప్రేక్షక పాత్రను వీడి స్త్రీలపై హింసను నాశనం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పెన్షనర్స్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రమణయ్య, సాయిరాంసింగ్, ట్రజరర్ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు రఘురాం, కృష్ణారావు, సుకన్య, ఉమెన్ ఫోర్స్ సభ్యులు సుజాత, జమున,నాగమణి తదితరులు పాల్గొని మాట్లాడారు. మహిళాభ్యుదయానికి శారద చేస్తున్న కృషిని ప్రశంసించారు.

## కొత్తపేటలో బాబు ష్యూరిటీ-బాబు గ్యారెంటీ



దుత్తలూరు,నవంబర్ 25,ప్రభాతవార్త : మండలంలోని కొత్తపేట గ్రామంలో బాబుష్యూరిటీ-బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ మాజీ సర్పంచ్ కాకర్ల చిన్నయ్య,గ్రామ కమీటీ అధ్యక్షులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ గ్యారెంటీ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఆరచాక పాలనకు రాబోవు ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.2024 లో జరుగు ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రిగా,ఉదయగిరి శాసన సభ్యుడుగా బొల్లినేని వెంకటరామారావు ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలనీ కోరారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు.ఈకార్యక్రమములో కొత్తపేట ఐటిడిపికోఆర్డినేటర్ వెంగళరావు,నాయకులు బసవయ్య ,గురుబ్రహ్మం,మాధవరావు,మహేంద్రబా బు, రమణయ్య,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన

**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు,మినగల్లు గ్రామాలలోని రైతుల శిక్షణా కార్యక్రమానికి కోవూరు ఏడిఏ డి.సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వరిలో నీటి యాజమాన్యంపై ప్రతి రైతు అవగాహన పెంచుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చునని తెలియజేశారు. నాట్లు వేసే సమయంలో పొలంలో నీరు 2 సెంటిమీటర్లు ఉన్నట్లు అయితే పైపైనే నాట్లు వీలౌతుందని,తద్వారా అధిక పిలకలు వచ్చునని తెలియజేశారు. వరిలో వివిధ ధశలలో వాడవలసిన నీటి యాజమాన్యం గురించి చర్చించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి ఎం .సురేంద్రరెడ్డి మాట్లాడుతు స్వల్ప కాలిక రకాలైన ఎన్,ఎల్ 34449,ఆర్ఎన్ఆర్15048 కే .ఎన్.ఎం 1638 లను సాగు చేసుకోవాలని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఏఇ వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకొని అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. ఈకార్యక్రమంలో వి.ఏ.ఏ సుజాత,ఇందుప్రియ, గ్రామరైతులు పాల్గొన్నారు.

## 27న కొండబిట్రగుంటలో కార్తీక పౌర్ణమి గరుడ సేవ



బిట్రగుంట, నవంబరు 25 ప్రభాతవార్తబోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 27వ తేదిన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక గరుడ సేవ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణలు తెలిపారు. టిటిడి తర హాలో జరిగే ఈ పౌర్ణమి గరుడ సేవ ఉత్సవంలో భక్తులు విశేషంగా పాల్గొనాలని వారు కోరారు.

## జల్సాల కోసం చోరీలు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 25, ప్రభాతవార్త** నగరంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో జల్సాల కోసం ద్విచక్ర వాహనాలను చోరీ చేసి అమ్ముకునే ముఠాను అరెస్టు చేసిన సందర్భంగా నగర డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా నగరంలో పలు చోట్ల ద్విచక్ర వాహనాలను దొంగిలించి తమ జల్సాల కోసం దొంగిలించిన సొత్తును అమ్మే ముఠాను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ హిమవతి ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాబి నేతృత్వంలో ప్రత్యేకంగా బృందంగా ఏర్పడి గాలిస్తున్న సమయంలో గత కొంత కాలంగా చోరీలు చేస్తూ ఎవరికి కంటపడకుండా ఉన్నటువంటి ఏడుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 7 మోటారు బైక్‌లు, మూడున్నర సవర్ల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు, వీటి విలువ సుమారు రూ.7లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలు ఎవరైనా తమ ద్విచక్ర వాహనాలను ఆరుబయట పార్కింగ్ చేయాల్సి వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలతో పార్కింగ్ చేసుకోవాలని, అలాగే ప్రతి ఒక్కరూ కూడా తమ ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సబ్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రకాష్ రెహమాన్, సిబ్బందిని కూడా నగర డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## ఓవెల్ ఆధ్వర్యంలో "ధండర్ ఫ్లాష్ స్ప్రింగ్ ఫెస్ట్" కార్యక్రమం



**నెల్లూరు,నవంబరు25 ప్రభాతవార్త-విద్య** ఓవెల్ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్థానిక టౌన్‌హాల్(పురమందిరం)లో ధండర్ ఫ్లాష్‌స్ప్రింగ్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఓవెల్ విద్యాసంస్థల ఛైర్మన్ రంగిశెట్టి వేణు, సిఈఓ రంగిశెట్టి ప్రమీలలు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల్లో దాగి ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో చదువులో రాణించం ఎంత ముఖ్యమో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనను వెలికి తీసి వారిని ప్రోత్సహించడం కూడా అంతే ముఖ్యమన్నారు. పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకునే విద్యార్థులను ఇలా సృజనాత్మకతవైపు ప్రోత్సహించటం ద్వారా వారిలోని ఒత్తిడి దూరమౌతుందని, తద్వారా ఉత్తమ ఫలితాలుసాధించేందుకు వీలు కలుగుతుందన్నారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ అభిషేక్ సింగంశెట్టి మాట్లాడుతు విద్యార్థులు భవిష్యత్‌లో తీసుకోవాల్సిన నిర్ణయాలతోపాటూ మానవ సంభందాల్లో వస్తున్న మార్పులు, సమాజ సేవ తదితర అంశాలను విపులంగా వివరించారు. ఫెస్ట్ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శిం చిన పాటలు, నృత్యాలు, డ్రామా, స్టేజీ కామెడీ, యోగా తదితర కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల జిఎం. మహదేవ్, ఇడీ బాలు, ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రసాద్, డిజిఎం వాహెబ్, ఎజిఎం గంగాధర్, సిబ్బంది కృష్ణకుమార్, సుధీర్, పెద్దన్న, విద్యా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే నగరంలో పేదల పరిస్థితి దుర్భరం

### -బాధితులకు తక్షణం హౌస్‌ఫర్‌ఆల్ ఇండ్లు మంజూరు చేయాలి



**నెల్లూరు,నవంబరు25 ప్రభాతవార్త-విద్య** పేరుకు కార్పోరేషన్ అయినా నగరంలోని అనేక ప్రాంతాల్లో పూరిగుడిసెల్లో నివశిస్తున్న పేదల బ్రతుకులు చినుకు పడితే దర్బుంగా తయారౌతుందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక 10వ డివిజన్ పరిధిలోని పత్తివారిస్కూల్ పక్కన గుడిసెల్లో నివశిస్తున్న 15మంది పేద కుటుంబాలు వానలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న సమాచారం తెలుసుకున్న జనసేన నాయకులు అప ్పల సుశీలమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో వారికి గుడిసెల్లో వర్షంనీరు కారకుండా ఉందేందుకు టార్బలిన్ పట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు పేరుకు మాత్రమే నెల్లూరు సిటీగా ఉందని ఇంకా అనేక ప్రాంతాల్లో పేదలకు కనీససౌకర్యాలు కూడా అందటం లేదన్నారు. గత మూడు సార్లుగా స్థానికంగా ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ వీరికి చేసింది శూన్యమన్నారు. నూతన శిలాఫలకాలు వేసుకుంటూ పోయే బదులు పేదలకు సహాయం చేసి ఉంటే బాగుండేదనిదుయ్యబట్టారు. పేదలు పడుతున్న అవస్థలను తెలుసుకున ్న తమ పార్టీ నెల్లూరు నగర నిర్ధేశకులు వేములపాటి అజయ్ సూచనలతో అప్పల సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో ఈ పట్టల పంపిణీ కార ్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. ఏన్నో ఏళ్లుగా పూరి యినా నేటికి హౌస్‌ఫర్ ఆల్ ఇండ్లు ఎందుకు పేద వారికి ఇవ్వలేదో వైకాపా నాయకులు తెలియజెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణం బాధితులకు ఇండ్లను మంజూరు చేయ్యాలని కోరారు. 11వ డివిజన్ జనసేన ఇన్‌చార్జ్‌గా ఉన్న రమణ జనసేన పార్టీ తరపును ధైర్యంగా గతంలో కారొ ్పరేషన్ ఎన్నికల్లో పాల్గొని నిలబడి పోరాడాడిని, పేదల సమస్యలను తమదృష్టికి తీసుకువచ్చిన రమణ సేవలు మరువలేనివన్నారు. రానున్న రోజుల్లో నెల్లూరు నగరంలో అజయ్ సారధ్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టనునా ్నమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, ఐదవ డివిజన్ ఇన్‌చార్జ్‌మోషా, కోవూరు జనసేన పార్టీ కేర్ టేకర్ గుడి హరిరెడ్డి, పత్తి రాము, వీర మహిళలు నాగరత్నం, రేణుక,నాయకులు విష్ణు, శర్మ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షమందితో మాటామంతి ప్రారంభం



**నెల్లూరు నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 33రోజులపాటు లక్షమందితో మాటామంతి కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఆయన చెప్పినట్లుగానే మూలాపేటలోని రావిచెట్టు కూడలి నుంచి ఉదయం 10గంటల 41 నిమిషాలకు పాదయాత్రను ప్రారంభించారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏ ఒక్కరు కూడా లేకుండా ఆ ప్రాంతం నుంచి ప్రారంభమైన మాటామంతి కార్యక్రమంలో కనిపించిన ప్రతి దుకాణంలోని వారితో, నడుస్తున్న వారితో, టీ కొట్టులో కూర్చున్న వారి దగ్గరకే శ్రీధర్‌రెడ్డి నేరుగా వెళ్ళి వారితోపాటు కూర్చుని, రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి నారాయణ



**నెల్లూరు నవంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని బాలాజీనగర్ గౌడహాస్టల్ సెంటర్లో ఉన్న టీడీపీ నాయకుడు ప్రవీణ్ పుట్టినరోజు వేడుకల్లో తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ శనివారం పాల్గొని, ప్రవీణ్ పుట్టినరోజుని పురస్కరించుకుని అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించాడు. నారాయణ బర్త్‌డే కేకును కట్ చేసి ప్రవీణ్‌కి శుభాకాంక్షలు తెలిపి, కేకును ప్రవీణ్‌కి తినిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, తానే మస్తాన్,జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌అజీజ్‌తో ఎస్సీసెల్ నేతల భేటీ



**నెల్లూరు నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌తో టీడీపీ ఎస్సీ సెల్ నేతలు శనివారం నగరంలోని హరనాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు డిసెంబర్-1న దళితులపై దమనకాండకు నిరసనగా దళిత శంఖారావం ( దళితుల పంతం-వైసీపీ అంతం) కార్యక్రమ ఏర్పాట్లపై అబ్దుల్‌అజీజ్‌తో చర్చించారు. ఈ భేటీలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కాకి ప్రసాద్, రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉయ్యాల జగన్, కువ్వారపు నాగేశ్వరరావు, బత్తల రాము పాల్గొన్నారు.

## ప్రజల సొమ్మును దోచుకున్న టిడిపి నేతల్ని నిలదీయాలి



**కావలి, నవంబరు 25 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజల సొమ్మును దోచుకున్న టిడిపి నేతల్ని మహిళలు నిలదీయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 24వ వార్డు కచ్చేరిమిట్టలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గత టిడిపి పాలనలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి అనుచరులకు, టిడిపి నేతలకు ప్రజల ధనాన్ని దోచిపెట్టారన్నారు. ఎన్నికల సమయంలో అబద్దపు హామీలతో ఓట్లు అడుగుతున్న టిడిపి నేతలకు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. అబద్దపు హామీలతో ప్రజల్ని మోసం చేస్తున్న చంద్రబాబునాయుడుని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరన్నారు. చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్‌లు టిడిపి పాలనలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. జగనన్న పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేయడం జరిగిందన్నారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకొని జగనన్న పని చేస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో జగన్మోహన్‌రెడ్డి 22 వేల ఇళ్లను మంజూరు చేయడంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాల్ని వర్తింపజేశారన్నారు. చేసిన అభివృద్ధిని బహిరంగంగా చూపిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి టాక్స్ రూపంలో వసూలు చేసిన సొమ్మునే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తుందన్నారు. అదికూడా ఇవ్వాల్సినంత ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మోసపు మాటలు చెబుతుందన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తు న్నానన్నారు. పనిగట్టుకొని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయన్నారు. వారి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.


**ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరిన మహిళలు...**కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పలువురు మహిళలు వైసిపిలో చేరారు. వారికి వైసిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, వార్డు నాయకులు యిర్మియా ప్రభాకర్‌రావు, శేషగిరిరావు,తిరివీధి ప్రసాద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ ఆలయంలో పూజలు చేసిన మాలేపాటి



**కావలి, నవంబరు 25 ప్రభాతవార్త** కావలి పట్టణ పెద్దచెరువు సమీపంలో వేంచేసి వున్న శ్రీ శ్రీశ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆయనకు స్వాగతం పలికి ఆశీస్సులు అందజేశారు. మాలేపాటి వెంట టిడిపి పట్టణ బిసి సెల్ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ, 31వ వార్డు ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, జి.వి.సురేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలతో ఆర్‌డిఓ సమావేశం



**సంగం నవంబర్ 25 ప్రభాతవార్త** సంగం తహసిల్దారు కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఓ మధులత బిఎల్‌ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వారికి పలు సూచనలు చేశారు. జీరో డోర్ నంబర్ల ఇంట్లో 10 కంటే ఎక్కువ ఉన్న ఓటర్ల,డెత్‌లపైప్రత్యే దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. 18,21 సంవత్సరాల యువతీ యువకులు నూతన ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు నాగరాజు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

## చీకవోలు సచివాలయం పరిశీలన




**సైదాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త** మం డల పరిధిలోని చీకవోలు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని ఇన్‌ఛార్జి ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ శనివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్న కుల గణన సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలిం చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ వెంక టేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చంద్రమోహన్, ట్రైనర్ రసూల్, ఇన్‌ఛార్జి ఇంజనీరింగ్ అధికారి వీరమణి తదితరులు పాల్గొన్నారు.

## జండర్ వివక్షతపై అవగాహన కార్యక్రమం




**సీతారామపురం నవంబర్ 25 ప్రభాతవార్త** మండల సమైఖ్య అద్వర్యంలో శనివారం ఓబి అధ్యక్షతన జండర్ వివక్షత వ్యతిరేఖత కార్యక్రమాన్ని స్దానిక స్త్రీశక్తి భవన్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బిడబ్ల్యూ సుధాకర్‌రావు మాట్లాడుతు జాతీయ స్దాయిలో జెండర్ వివక్షత వ్యతిరేఖ కార్యక్రమ ప్రచార కోసం కార్యచరణ ప్రణాళిక ఈనెల 25 వ తేది నుండి నాలుగు వారాల పాటు నిర్వహించబడుతుందని మొదటి వారంలో మహిళ పై హింస గురించి, రెండో వ వారంలో బాల్యా వివాహాల గురించి మూడోవ వారం రక్త హీనత గురించి చివరి వారంలో ఆడపిల్లల విద్య గురించి కార్యాచరణ ప్రణాళికను నాలుగు వారాలపాటు నిర్వహించబడుతుందని అన్నారు. దీనిపై డ్వాక్రామహిళలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో సిసిలు,ఓబిలు, విఒఎలు పాల్గోన్నారు.

## హెచ్చరిక బోర్డులు ఉల్లంఘించి వరి సాగుపై ఫిర్యాదు



**విడవలూరు నవంబర్ 25, ప్రభాతవార్త** మండలం దంపూరు గ్రామంలో ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన పట్టించుకోకుండా అక్రమంగా వరి సాగు చేస్తున్న వారిపై స్థానిక వీఆర్వో సలోచనమ్మ శనివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దంపూరు గ్రామంలో సర్వే నెంబరు 418 లో గల 10.64 సెంట్లు గ్రామ కంఠం భూమి ఉంది. ఈ భూమిలో ఎవరు సాగు చేయకూడదని రెవెన్యూ అధికారులు ఇది వరకే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే ఈ బోర్డులను దిక్కరించి కొంత మంది వరి నాట్లు వేయడంతో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి తహశీల్దార్ భాను ప్రకాష్‌ని వివరణ కోరగా అది గ్రామకంఠం భూమి ఇది వరకే ఆ భూమిలో ఎవరు దిగరాదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశాం. కొంత మంది ఇది వరకు సాగు చేసుకుంటున్న వాళ్ళు సాగు చేసుకుంటామని తెలిపారు. పంట వేయ్యరాదని చెప్పాం. చట్ట విరుద్ధంగా వరి నాట్లు వేయడంతో స్థానిక వీఆర్వో ఫిర్యాదు చేశారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియజేసి వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అనుభవదారులకు పట్టాలు అందజేస్తాం




**విడవలూరు నవంబర్ 25, ప్రభాతవార్త** మండల కేంద్రంలో సర్కారు తోపులో ఉన్న ప్రభుత్వ భూమి అనుభవంలో ఉన్న వారికి అసైన్డ్‌మెంటన పట్టాలు త్వరలో అందజేయనున్నట్లు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని సచివాలయం ఆర్‌బీకే కార్యాలయంలో గ్రామ సభనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా భూమిని సాగు చేసుకుంటున్న వారికి అసైన్డ్‌మెంట్ పట్టాలు మంజూరు కొరకు స్థానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో పేదలకు 60 మందికి పట్టాలివ్వగా, మిగిలిన వారందరికి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 335 ఎకరాలకు ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వేలో ఎవరు అనుభవదారులు ఉంటారో వారికి పట్టాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే పట్టాలు పొందిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేసే ప్రతి పథకం వర్తిస్తుందన్నారు. అనుభవదారులు ఎవరైనా పేరు నమోదు చేయకపోతే స్థానిక వీఆర్వో దగ్గర నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పట్టాల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ భవనమ్మ, వైకాపా మండల గౌరవ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, వైకాపా నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ భాను ప్రకాష్, రీ సర్వే డీటీ అజీజ్, వీఆర్వో వెంకటేశ్వర్లు, రవిదర్శిని, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణోత్సవం

**పెంచలకోన(రాపూరు). నవంబరు25ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం శనివారంవైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారు జామున స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా అభిషేకాలు,పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థానమండపంలో స్వామి,అమ్మవార్లకళ్యాణం వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మద్య, శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామ,అమ్మవార్లనుతిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి వారి సహస్ర దీపాలంకరణ మండపంలో స్వామివారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకొని పూజలునిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లనూ ఆలయ ఇఓ.సిబ్బంది పర్యవేక్షించగాస్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చక స్వాములు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వాములు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో కోనసాగుతున్న అన్నదానం

**రాపూరు,నవంబరు25ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మాలాదారణచేసిన స్వాములకు,భక్తులకు నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమం విజయవంతగా సాగుతుంది.ఇందులో బాగంగాశనివారం ఉదయం శ్రీ మహావిష్ణువు మూలమూర్తికి ప్రత్యేకంగా పాలు,పెరుగు,నెయ్యి,తేనే,పంచదారలతో అబిషేకంనిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో 12వ రోజు మద్యాహ్నం స్వాములకు నెల్లూరుకు చెందిన కేశానిశ్రీనివాసరావు,వెంకటలక్ష్మిలు,రాపూరులోని మద్దెలమడుగుకు చెందిన వైసిపి నాయకుడు శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డిజన్మదినం సందర్బంగా గులించర్ల గ్రామానికి చెందిన కాకులూరు స్యూనారాయణ రెడ్డి,సుజీత దంపతులు,గుండవోలు గ్రామానికి చెందిన కోత్తూరు శంకర్ రెడ్డి, జానకీ,నల్లవడ్ల గణేష్ రెడ్డి,ప్రసన్నలు అన్నదానం నిర్వహించారు. రాత్రి స్వామి వారి ధ్వజ స్థంభం పైన అకాశదీపాన్ని వెలిగించిన తరువాత పూజలు నిర్వహించారు.సాయంత్రం అయ్యప్ప స్వాములకు,గోవింద స్వాములకు భిక్ష కార్యక్రమం డిప్యూటీ తహశిల్దార్ ప్రదీప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,పెద్ద ఎత్తున స్వాములు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీలలో నాడు..నేడు పనులపై సమీక్ష

**రాపూరు,నవంబరు25ప్రభాతవార్త** రాపూరు ప్రాజెక్ట్ పరిధిలోని 110 అంగన్ వాడీ కేంద్రాలలో నాడు..నేడు పథకం ద్వారా మంజూరైన పనులపైశనివారం రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపూరు ఐసిడిఎస్ సిడిపిఓ సునంధ,మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు పాల్గోని నాడు..నేడు పనులపైఅంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ పనుల ద్వారా ఒక్కో కేంద్రానికి రూ. 2లక్షలు మంజూరైనట్లుఈ నిధులతో అంగన్‌వాడీ కేంద్రాలలో టాయిలేట్లు, నీటి సౌకర్యం,విద్యుత్ సౌకర్యం,చిన్న,చిన్న మరమత్తుపనలు నిర్వహించుకోవాలన్నారు. ఈ పనులకు సంబందించి అంగన్‌వాడీ కేంద్రాలలోని తల్లులతో ఒక కమిటీ ఏర్పరిచి ఈ కమిటీ ద్వారా పనులు నిర్వహించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి మూర్తి,సూపర్‌వైజర్‌లురాధిక,రాజ్యలక్ష్మి,శారద,ఫాతిమా,కోండమ్మ,పద్మ,ప్రాజెక్ట్ పరిదిలోని కలువాయి,రాపూరు,సైదాపురం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గోన్నారు.